# సమాజ హితం కోసం కృషి చేస్తాం

● మాజీమంత్రి జోగు రామన్న

ఎదులాపురం, జూలై 31 : ప్రతి నిత్యం ఉన్నతమైన ఆలోచనలు కలిగి ఉంటూ సమాజ హితం కోసం పని చేసిన వారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. పిట్టలవాడలోని మాంగ్ సమాజ్ కమిటీ హాల్ ప్రాంగణంలో అన్నాభావు సాఠే కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగారం వాగ్మారే ప్రథమ వర్ధంతి బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీమంత్రి జోగు రామన్న.. గంగారం వాగ్మారే చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అంత కుముందు కమిటీ హాల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. కమిటీ ప్రతినిధులు నిర్మాణ వివరాలు మాజీమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభ్యున్నతి కోసం గంగారం వాగ్మారే అవిశ్రాంత కృషి చేశారని అన్నారు. ప్రతి గ్రామంలో అన్నాభావు సాఠే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న ఆశయంతో ముందుకు సాగారని పేర్కొన్నారు. గంగారం వాగ్మారే ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా కష్టసుఖాల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున అండగా నిలుస్తామని భరోసా కల్పించారు.కార్యక్రమలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, ఉద్దవ్‌కాంబ్లే, వసుదేవ్, నేతలు కుమ్ర రాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీమంత్రి జోగు రామన్న

## నేషనల్ అచీవ్‌మెంట్ పోటీపై దృష్టి సారించాలి

ఇచ్చోడ, జూలై 31: నేషనల్ అచీవ్‌మెంట్ పోటీపై ఉపాధ్యాయులు విద్యార్థులపై దృష్టి సారించాలని ఇచ్చోడ, సిరికొండ ఇన్‌చార్జి ఎంఈవో రాథోడ్ ఉదయ్ తెలిపారు. ఇచ్చోడ, సిరికొండ మండల కేంద్రాల్లో కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ నెలలో 3, 6, 9వ తరగతులకు నేషనల్ అచీవ్‌మెంట్ పోటీలు ఉంటాయని తెలిపారు. దీని కోసం విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచాలన్నారు. ప్రతి రోజూ మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. సమావేశంలో కాంప్లెక్స్ హెచ్ఎం సునీల్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మనోహర్, సీఆర్పీలు రవీందర్, శ్యాం, హెచ్ఎం విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## పంద్రం శంకర్‌కు సన్మానం

బోథ్, జూలై 31 : మండలంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యవంతులు చేస్తున్న బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ పంద్రం శంకర్‌ను బుధవారం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేశ్, షేక్ ఆలీ, న్యాయవాది ఆడెపు హరీశ్, కుమ్మరి విజయ్ పాల్గొన్నారు.

## ఒకరి అదృశ్యం

ఇంద్రవెల్లి, జూలై 31: తుమ్మగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని పాలుండిగూడకు చెందిన మడావి నాగోరావ్(47) అదృశ్యమైనట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... మడావి నాగోరావ్ ఈ నెల 29వ తేదీన ఉదయ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారి బంధువుల ఇండ్లలో వెతికిన ఆయన ఆచుకీ లభించలేదు. నాగోరావ్ భార్య దుర్పాతాబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు.

## విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దు

ఎదులాపురం, జూలై 31 : విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దని జిల్లా అసంక్రమిత వ్యాధులు నివారణాధికారి శ్రీధర్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్‌లోని కొలాం పాఠశాలలో నేషనల్ మెంటల్ హెల్త్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మానసిక సమస్యలు ఉంటే హెల్ప్ లైన్ టెలిమానస్ నంబర్‌ను సంప్రదించాలన్నారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో అంకోలి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సర్ఫరాజ్, వైద్య సిబ్బంది శ్యామల, నల్ల ఈశ్వర్ రెడ్డి, ఆశకార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

బేల, జూలై 31: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని మండల ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని కుమ్రం భీం కాంప్లెక్స్‌లో ఆదివాసీ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయిసెంటర్ అధ్యక్షుడు కోరేంగే సోనేరావ్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఆగస్టు 9వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సెలవు దినం ప్రకటించినందుకు ఆదివాసీ గూడాలంతా కదిలి ఏకమై ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆదివాసుల ఐక్యతను చాటి చెప్పాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఆడె శంకర్, మండలాధ్యక్షుడు సిడాం నందకుమార్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు వివిధ సంఘాల జిల్లా, మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## రుణమాఫీ రాని రైతుల పక్షాన పోరాటం చేస్తాం

బేల, జూలై 31 : ఆదిలాబాద్ జిల్లాలోని రుణమాఫీ రాని రైతుల పక్షాన పోరాటం చేస్తామని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రోకండ్ల రమేశ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ విషయంలో రైతులను మోసం చేస్తుందని పేర్కొన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రూ.లక్ష లోపు ఉన్న రైతులకు రుణమాఫీ సరిగా చేయడం లేదన్నారు. రైతులకు రావాల్సిన రుణమాఫీ, రైతు భరోసా వచ్చేంత వరకు పోరాటం చేస్తామని, రైతులు అధైర్యపడొద్దని సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గంభీర్ ఠాక్రే, ప్రమోద్ రెడ్డి, సతీశ్ పవార్, తాన్ భా ఠాక్రే, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

ఎదులాపురం, జూలై 31 : ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న మున్సిపల్ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు వైద్య శిబిరం ఏర్పాటు చేశామని ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ అన్నారు. ఏఐటీయూసీ విజ్ఞప్తితో పాటు కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఆదిలాబాద్‌లోని మున్సిపల్ కార్యాలయంలో కార్మికుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్, మున్సిపల్ కమిషనర్ ఎండీ ఖమర్ అహ్మద్ ప్రారంభించారు. పుత్లి బౌలి, శాంతినగర్ అర్బన్ హెల్త్ సెంటర్ల వైద్యులు, సిబ్బంది మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్‌వో గజానన్, మెడికల్ ఆఫీసర్లు సాయిరాం, ఆఫీషియ, సానిటరి ఇన్‌స్పెక్టర్ నరేందర్, ఏఐటీయూసీ, మున్సిపల్ వర్కర్ యూనియన్ నాయకులు దేవేందర్, రాజు, సీవో నవీన్ కుమార్, రాజారెడ్డి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని అందంగా తీర్చిదిద్దాలి

ఇంద్రవెల్లి, జూలై 31: మండలంలోని గౌరాపూర్ గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి నాలుగు ఎకరాలల్లో ఏర్పాటు చేసిన బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని అందంగా తీర్చిదిద్దాలని డీఆర్డీవో సాయన్న అన్నారు. బుధవారం బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి, నాటిన మొక్కలను డీఆర్డీవో సాయన్న పరిశీలించారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పిల్లలకు అందించే పౌష్టిక ఆహారంపై అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి చెందిన పలు రకాల రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, ఎంపీవో సమీర్ హైమద్, ఏపీవో జాదవ్ శ్రీనివాస్, టీఏలు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రూ.47లక్షలతో అభివృద్ధి పనులకు తీర్మానం

భైంసా, జూలై 31 : భైంసాలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చైర్‌పర్సన్ సబియా బేగం అధ్యక్షతన బుధవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పట్టణ ప్రగతిలో భాగంగా పలు అభివృద్ధి పనులకు తీర్మానం చేశారు. ఈ మేరకు పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. మొత్తం 47 లక్షలతో 14 అభివృద్ధి పనులకు ఆమోదించారు. అనంతరం 4వ వార్డు కౌన్సిలర్ చందులాల్ మాట్లాడుతూ వార్డు పరిధిలో వీధి దీపాలు వెలగడం లేదని, కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు బురదగా మారి అవస్థలు పడుతున్నారు. సమస్యలు పరిష్కరించాలన్నారు. అంతేగాకుండా శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన అనుమతి కొరకు కలెక్టర్‌కు పంపించాలని బీజేపీ కౌన్సిలర్లు వినతి పత్రం అందించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బోథ్ సమస్యలపై గళ మెత్తడం అభినందనీయం

బోథ్, జూలై 31 : రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ నియోజకవర్గ ప్రాంత సమస్యలపై గళమెత్తడం అభినందనీయమని ఆత్మ మాజీ చైర్మన్ మల్లెపూల సుభాష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే జాదవ్ అనిల్ వివరించిన సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి బోథ్ మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా చేయాలన్నారు. ఫైర్ స్టేషన్, కుప్టి ప్రాజెక్ట్, జనరల్ డిగ్రీ కళాశాల, శిథిలావస్థలో ఉన్న కార్యాలయాలను నూతనం ఏర్పాటు చేయాలని, ఇతరత్ర సమస్యలు పరిష్కరించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు బుచ్చన్న, భీంరావ్, లక్ష్మణ్, జగన్ పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి

ఎదులాపురం, జూలై 31 : నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా సూచించారు. బుధవారం ఆదిలాబాద్‌లోని గాంధీ పార్కు, ఇందిరా ప్రియదర్శిని స్టేడియం, క్రీడాపాఠశాలలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి నీరు పోశారు. మున్సిపల్, అటవీ, మెప్మా సిబ్బంది, కళాశాల విద్యార్థులు, సీనియర్ సిటిజన్లు, యువకులు, క్రీడాకారులతో కలిసి 600 మొక్కలు నాటి నీరు పోశారు కార్యక్రమంలో డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు, ఎస్ఆర్ గులాబ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు డాక్టర్ దేవీదాస్ దేశ్ పాండే, ప్రధాన కార్యదర్శి రాం కులకర్ణి, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, భాస్కర్, నిలకిషన్, శివన్న, ఆర్గనైజింగ్, స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ అజయ్, కేర్ టేకర్ స్వప్న, కోచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

### మహిళా శక్తి కార్యక్రమంపై సమీక్ష

ఎదులాపురం,జూలై 31 : ఆదిలాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శక్తి కార్యక్రమంపై సంబంధిత శాఖలు గ్రామీణ అభివృద్ధి, సెర్ప్, లీడ్ బ్యాంకు, పశు, స్త్రీనిధి, పరిశ్రమలు, విజయ డెయిరీ, తదితర శాఖల అధికారులు, జిల్లా సమాఖ్య, మండల సమాఖ్యల ప్రతినిధులతో కలెక్టర్ రాజర్షి షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా శక్తిమంతులను చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని అన్నారు. మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడం మహిళా శక్తి పథకం ప్రధాన ఉద్దేశాలని అన్నారు. సమావేశంలో జిల్లా ట్రైనీ కలెక్టర్ అబిగ్యాన్ మాలవియ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయన్న, జిల్లా అధికారులు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు పాల్గొన్నారు.

### తక్కువ బరువు ఉన్న పిల్లలు కచ్చితంగా నిర్ధారించాలి

తక్కువ బరువు ఉన్న పిల్లలు ఖచ్చితంగా నిర్ధారించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో భాగంగా సంబంధిత అధికారులకు గ్రోత్ మానిటరింగ్ పై పలు సూచనలు చేశారు. మండల ప్రత్యేకాధికారులు, మండల ప్రజా డెవలప్‌మెంట్ ఆఫీసర్స్, కమిషనర్స్ మున్సిపాలిటీ ఆదిలాబాద్, బాలల అభివృద్ధి ప్రాజెక్ట్ అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఐసీడీఎస్ ప్రాజెక్టుల సూపర్ వైజర్, ఏపీఎం సెర్ప్, అధికారులు, మెప్మాలకు సూచనలు చేశారు.

## నాణ్యమైన భోజనం అందించాలి

నిర్మల్ అర్బన్, జూలై 31 : నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ హాస్టళ్లలో విద్యార్థులకు సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నవీన్, దిగంబర్ అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఏఎస్ఈడబ్ల్యూవోకు వినతిపత్రం ఇచ్చారు. హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు.

## క్యాన్సర్ రోగికి విద్యార్థుల చేయూత

నిర్మల్ అర్బన్, జూలై 31 : పట్టణంలోని సెయింట్ థామస్ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రత్నాపూర్ కాండ్లి గ్రామానికి చెందిన ముత్తవ్వ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్నారు. జమ చేసిన రూ.10 వేల నగదును ఆమెకు విరాళంగా అందజేశారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ సెబాస్టియన్ అభినందించారు. కార్యక్రమంలో జీఎస్ఎఫ్ మేనేజర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటాలి

నిర్మల్ అర్బన్, జూలై 31 : మొక్కలు నాటి భవిష్యత్ తరాలకు మంచి ఆక్సిజన్ అందించాలని నిర్మల్ మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అన్నారు. వనమహోత్సవంలో భాగంగా బుధవారం నిర్మల్‌లోని డబుల్‌బెడ్రూం ఇండ్ల వద్ద అధికారులు, కాలనీ వాసులు కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, దేవీదాస్ పాల్గొన్నారు.

## పంచాయతీ రికార్డులు పక్కగా ఉంచాలి

దిలావర్‌పూర్, జూలై 31 : గ్రామ పంచాయతీల్లో రికార్డులు సక్రమంగా ఉంచాలని డీఎల్పీవో రమేశ్ సూచించారు. బుధవారం గుండంపల్లి గ్రామ పంచాయతీని ఆయన తనిఖీ చేశారు. పంచాయతీలో రికార్డులను పరిశీలించారు. అక్కడి నుంచి గ్రామంలో చేపడుతున్న పారిశుధ్యం పనులు, ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు. ఆయన వెంట ఎంపీవో గోవర్ధన్, కార్యదర్శి స్వాతి, కారోబార్ రాజారెడ్డి ఉన్నారు.

## రుణమాఫీ ఆపితే ఊరుకునే ప్రసక్తి లేదు

బైంసా, జూలై 31: అంక్షల పేరుతో రుణమాఫీ ఆపితే ఊరుకునేది లేదని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్‌బాబు అన్నారు. బుధవారం ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం లక్షలోపు రుణాలు 19 లక్షల మందికి చేస్తే ఈ ప్రభుత్వం ఆంక్షల పేరుతో 11 లక్షల మందికి మాఫీ చేసి 8 లక్షల మంది రైతులకు రుణామాఫీ చేయలేదన్నారు. వ్యవసాయ రుణాలకు నిబంధనల పేరిట రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పడం సరికాదన్నారు. రైతులకు రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డుకు మ్యాచ్ కాలేదంటూ రైతుల ఖాతాల్లో రుణమాఫీ జమ చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు.

## రుణమాఫీ వర్తింపజేయాలి

కుంటాల, జూలై 31: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల వరకు తీసుకున్న ప్రతి రైతు రుణమాఫీ చేయాలని మాజీ ఎంపీపీ, బీజేపీ నాయకుడు అప్క గజ్జారాం అన్నారు. బుధవారం కుంటాలలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రేషన్‌కార్డు లేకపోవడంతో చాలా మంది రైతులు నష్టపోతున్నారని అన్నారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ సుధాకర్, సోమ సత్తయ్య, భూలింగు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

ముథోల్, జూలై 31: ముథోల్‌లోని నాయబాది కాలనీకి చెందిన మాధవరావు సిందే బుధవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న తోటి స్నేహితులు, ముథోల్ ప్రభుత్వ పాఠశాలలో 1991-92లో పదో తరగతి చదివిన స్నేహితులందరూ కలిసి రూ. 10వేలు అందరూ సహృదయంతో అతని అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించారు.

## గోదావరి నదిలో దూకి వివాహిత ఆత్మహత్య

బాసర, జూలై 31 : బాసర వద్ద గోదావరి నదిలో దూకి వివాహిత ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ గణేశ్ తెలిపారు. వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా ధర్మపురి కాలనీకి చెందిన తుమ్మల లక్ష్మి(32) అనే వివాహిత బుధవారం బాసర గోదావరి నదిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన స్థానికులు సంఘటన స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్లతో మృతురాలిని బయటకు తీశారు. ఘాట్ వద్ద మృతురాలు వదిలిన ఆధార్‌కార్డు, ఫోన్ నంబర్ ఆధారంగా బంధువులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమర్టం కోసం ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గణేశ్ తెలిపారు.

## మూగజీవాల సేవ అదృష్టం

సోన్, జూలై 31: మూగ జీవాల సేవ అదృష్టంగా భావించి సేవ చేయడం కొందరికే కలుగుతోందని మాజీ ఎంపీపీ సాద సుదర్శన్ అన్నారు. బుధవారం నిర్మల్ మండలం వెంగ్వాపేట్ గ్రామ పశు వైద్యాధికారి మహేశ్‌కుమార్ బదిలీపై మామడకు వెళ్తున్న సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. అదే విధంగా ఆఫీసు సబార్డినేటర్ మధును కూడా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గంగన్న, నాగభూషణ్, వీడీసీ సభ్యులు చంద్రగౌడ్, తిరుపతి, శివలింగు, మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని యువతి ఆత్మహత్య

ఎదులాపురం, జూలై 31 : మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యూహౌసింగ్‌బోర్డు కాలనీలో నివాసముంటున్న గైక్వాడ్ రేఖ(27) మంగళవారం రాత్రి ఉరేసుకుని మృతి చెందినట్లు ఎస్ఐ విష్ణువర్ధన్ తెలిపారు. గైక్వాడ్ దీక్ష , గైక్వాడ్ రేఖ అక్కచెల్లెలు ఇద్దరు అద్దెకు ఉంటున్నారు. తరుచుగా ఇద్దరి మధ్య చిన్నచిన్న విషయాలకు గొడవలు అవుతుండేవి. ఈ నెల 28వ తేదీన ఇంట్లో పని కోసం గొడవ జరిగింది. అప్పటి నుంచి ఇద్దరు మట్లాడుకోవడం లేదు.మంగళవారం రాత్రి ఇంట్లో ఉరేసుకుంది. దీక్ష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యార్థి సంఘాల నాయకుల అరెస్టులను ఖండిస్తున్నాం

ఎదులాపురం, జూలై 31: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గణేశ్, జిల్లా సహాయ కార్యదర్శి కనక దత్తత్రి, నాయకులు మెస్రం మారుతి, కనక ప్రతమేశ్‌ను పోలీసులు హైదరాబాద్‌లో బుధవారం అరెస్టు చేశారు. సాయినాయక్ గంజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా గణేశ్ మాట్లాడుతూ నాయకుల అరెస్టు ఖండిస్తున్నామన్నారు. విద్యారంగ సమస్యలపైన ప్రశ్నించే వారిని అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు.

## ఉమ్మడి జిల్లాలో గుట్కా మట్కాను అరికట్టాలి

ఎదులాపురం, జూలై 31 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జోరుగా గుట్కా మట్కా దందా కొనసాగుతున్నదని తుడుం దెబ్బ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు గోడం గణేశ్ ఆరోపించారు. బుధవారం ఆదిలాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంతమంది ఏజెన్సీ ప్రాంతాల్లో డంపింగ్ చేస్తూ అమయాక ఆదివాసీలతో వ్యాపారం చేయిస్తున్నారన్నారు. జిల్లాలో జోరుగాసాగుతున్న గుట్కా, మట్కాను అధికారులు అరికట్టాలని కోరారు. సమావేశంలో తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉయిక సంజీవ్, కొల్లం సంఘం జిల్లా అధ్యక్షుడు సోనేరావ్, తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోజ్, డివిజన్ అధ్యక్షుడు కుమ్ర జంగు పటేల్, డివిజన్ ఉపాధ్యక్షుడు ఆత్రం గణపతి పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాల వసతి గృహం తనిఖీ

ఎదులాపురం, జూలై 31 : ఆదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణంలో ఉన్న క్రీడా పాఠశాల వసతి గృహాన్ని కలెక్టర్ రాజర్షి షా బుధవారం తనిఖీ చేశారు. వంటశాలను పరిశీలించి, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉదయం వాకింగ్ ట్రాక్ వద్ద వాకర్లతో ఇబ్బందులు పడుతున్నామని, తమకు క్రీడా సామగ్రి సమకూర్చాలని విద్యార్థులు కలెక్టర్‌కు విన్నవించడంతో క్రీడా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ అజయ్, శిక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ వేలానికి భారీ స్పందన

ఎదులాపురం, జూలై 31 : ఆదిలాబాద్ జిల్లాలోని సర్వీసులో లేనటువంటి నిరుపయోగంగా ఉన్నటువంటి కంప్యూటర్లు, ప్రింటర్స్, కిట్ ఆర్టికల్స్, పాతబడిన బెడ్లు, ఇనుప సామగ్రి, స్టోర్ వస్తువులకు నిర్వహించిన బహిరంగ వేలం పాటకు భారీ స్పందన లభించిందని ఎస్పీ గౌష్ ఆలం తెలిపారు. ఆదిలాబాద్‌లోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో కమిటీ సభ్యుల సమక్షంలో వేలంపాట కార్యక్రమం నిర్వహించారు. పాతబడిన పోలీస్ కార్యాలయాలలోని, పోలీస్ స్టేషన్‌లోని వస్తువులను బహిరంగ వేలం నిర్వహించడంతో 103 మంది పాల్గొనగా వస్తువులను మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన మహ్మద్ అలీ ఫక్రుద్దీన్ రూ 6,11,000లకు వేలం పాట ద్వారా స్వీకరించారు. దాదాపు 128 రకాల వస్తువులను బహిరంగ వేలం ద్వారా స్వీకరించడం జరిగింది. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆపరేషన్ బి సురేందర్ రావు, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ పోతారం శ్రీనివాస్, పరిపాలనాధికారి ఏవో భక్త ప్రహ్లాద్, సూపరింటెండెంట్ గంగాధర్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు నవీన్, మురళి, చంద్రశేఖర్ రిజర్వ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మోసగాళ్లను నమ్మవద్దు

ఎదులాపురం, జూలై 31 : మీ కొడుకు లేదా కూతురు డ్రగ్స్‌తో పట్టుబడ్డారని, క్రిమినల్ కేసులో చిక్కుకున్నారని, వారిని విడిపించేందుకు డబ్బు డిమాండ్ చేస్తూ ఫోన్ కాల్స్ వస్తున్నాయని, వాటిని నమ్మవద్దని ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇలాంటి వాటిని నమ్మవద్దని, అవి ఫేక్ కాల్స్ అని సూచించారు. ఈ రకమైన కాల్స్ పోలీస్ లేదా ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు చేస్తున్నట్లు మోసగాళ్లు మనల్ని బురిడి కొట్టిస్తున్నారని తెలిపారు. ఇలాంటి కాల్స్ వస్తే వెంటనే నిర్ధారించుకోవాలని సూచించారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

బోథ్, జూలై 31: మర్లపెల్లి గ్రామ శివారులో బుధవారం పేకాటాడుతున్నారన్న ముందస్తు సమాచారంతో స్థావరంపై ఎస్సై రాము ఆధ్వర్యంలో దాడి చేశారు. ఏడుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.17,610 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు..

## సీఎస్‌పీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నార్నూర్ , జూలై 31 : సీఎస్‌పీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాదవ్ శ్రీరామ్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని రాజుల్‌గూడలో సీఎస్‌పీ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సురేశ్, డైరెక్టర్ దుర్గే కాంతారావు, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ మాజీ చైర్మన్ నాగోరావ్, మాజీ సర్పంచ్‌లు రాథోడ్ సావీందర్, బానోత్ గజానంద్‌నా